ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

జయశంకర్ 5 భూపాలపల్లి
మంగళవారం 9 ఏప్రిల్ 2024

వ్యక్తిపై కత్తితో దాడి


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాగేంద్రప్రసాద్

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 8: మండ లకేంద్రం లోని చేపలమార్కెట్‌లో ఓ వ్యక్తిపై కత్తితో దాడిచే సిన సంఘటన సోమవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. చేపలమార్కెట్‌లో చేపలు విక్రయించే నాగేంద్రప్రసాద్‌పై వంశీ అనే వ్యక్తి కత్తితో మొహంపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన నాగేంద్ర ప్రసాద్‌ను స్థానికులు ద్విచక్రవాహనంపై మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో వరంగల్‌కు తరలించారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్సై అశోక్ చేపల మార్కెట్‌కు చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన వంశీని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.


భూపాలపల్లిలో ఉగాది పచ్చడి పదార్థాల విక్రయం

షడ్రుచుల క్రోధి

నేడు ఉగాది పర్వదినం

- తెలుగు వారి తొలి పండుగకు సర్వం సిద్ధం
- భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్న ప్రజలు
- ముస్తాబవుతున్న ఆలయాలు
- పంచాంగ శ్రావణం, కవి సమ్మేళనాల ఏర్పాట్లు

భూపాలపల్లిటౌన్/ములుగు, ఏప్రిల్ 8: ఉగాది వేడుకలకు తెలుగింటి వారు సిద్ధమవుతున్నారు. శ్రీక్రోధి నామ సంవత్సరంలో పుష్య బహుళ పాడ్యమి పునర్వసు నక్షత్రం మంగళవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉగాదితో పాటు తెలుగు నూతన సంవత్సర వేడుకలను జరుపుకోనున్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఇవి అంబరాన్నంటనున్నాయి. ఇంగ్లిష్ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరం జనవరి 1 నుంచి ప్రారంభమైనప్పటికీ పంచాంగం ప్రకారం ఉగాది నుంచే తెలుగు వారి కొత్త ఏడాది మొదలవుతుంది. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఇంటింటా పూజలు, వేడుకలు జరుపుకుంటారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఉదయం మూలవిరాట్టులకు అర్చనలు, అభిషేకాల తర్వాత ప్రజలు దర్శనం చేసుకోనున్నారు. సాయంత్రం వేళ పంచాంగ పఠనం, శ్రవణ కార్యక్రమాలు జరుగుతాయి. వేద పండితుల సమక్షంలో నూతన పంచాంగాన్ని చదివి వినిపిస్తారు. మామిడి తోరణాలు, పిండివంటలతో ఇళ్లిల్లూ శోభాయమానంగా వెలుగుతాయి.

ఉగాది విశిష్టత

ఉగాదిలో ఉగా అంటే నక్షత్ర గమనం అని అర్థం. ఆరంభ దశను ఆది అంటారు. అంటే.. నక్షత్రగమనం ఆరంభ సమయమన్నమాట. అందుకే ఈ పర్వదినాన్ని 'ఉగాది' అని పిలుస్తారు. చైత్రశుద్ధపాడ్యమి నాడు ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. కొత్త జీవితానికి శుభారంభం పలికే సమయమే ఉగాది పర్వదినం. తెలుగు సంవత్సరం ఈ రోజు నుంచే ప్రారంభమవుతుంది. షడ్రుచుల కలయికగా పులుపు, తీపి, ఉప్పు, కారం, చేదు, వగరుల సమ్మేళనమే ఉగాది. పచ్చడిలాంటి మిశితమైన జీవన ప్రయాణానికి మార్గనిర్దేశం చేస్తుంది. వసంత రుతువు ఆరంభమయ్యే రోజే చైత్రశుద్ధ పాడ్యమి ఈరోజు అశ్విని నక్షత్రం ఉంటుంది. మాసాల్లో చైత్రం, తిథిల్లో పాడ్యమి, నక్షత్రాల్లో అశ్విని అగ్రభాగంలో ఉంటాయి. అంటే కాలచక్ర గమనంలో ఏ ఏడాదికాడాది మళ్లీ మొదలయ్యే రోజునే తెలుగు సంవత్సరాది ఉగాదిగా పిలుచుకుంటారు. పాత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ షడ్రసోపేతమైన పచ్చడితో కొత్త ఏడాదికి స్వాగతం పలికేదే ఈ పర్వదినం.

ఊరూరా ప్రత్యేక పూజలు

నూతన సంవత్సరంలో రాశి ఫలాలు, గ్రహ స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహశాంతులు జరిపించుకుని సుఖంగా ఉండేందుకు ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణాన్ని చేయిం చుకుంటారు. అదే రోజు ప్రతి ఇంటా ప్రత్యేక పూజలు ఉంటాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. పలు చోట్ల కవి సమ్మేళనాలు జరుగుతాయి. ప్రధానంగా భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరాలయం, కోటగుళ్లు, కోటంచ ఆలయంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ములుగు జిల్లాలోని ప్రఖ్యాత రామప్ప, మల్లూరు హేమాచల క్షేత్రంతోపాటు జిల్లాకేంద్రం, ఆయా మండలకేంద్రాలు, గ్రామాలలోని ప్రముఖ ఆలయాలో పంచాంగ పఠనం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి.



షడ్రుచుల పచ్చడికి ఉపయగించే కుండలు, సరుకులు

రాజకీయాలు పక్కకు పెట్టండి..
రైతులకు నీళ్లివ్వండి

- మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి
- ఆరోపణలు ప్రతి ఆరోపణలతో కాలయాపన చేయకండి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వీరయ్య


పగుళ్లు తేలిన 20వ పిల్లరును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 8: మేడిగడ్డ బ్యారేజీలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య ఆరోపించారు. అయితే.. రాజకీయాలను పక్కకు పెట్టి రైతులకు సాగునీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సాగు, తాగునీరు లేక కరువు విలయతాండవం చేస్తుంటే ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అదే బ్యారేజీకి మరమ్మతులు చేయాలని పట్టుపట్టడం, ఇలా ఒకరిపై ఒకరు విమర్శలు చేస్తూ కాలయాపన చేయడం సరికాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీని సీపీఎం బృందం సోమవారం సందర్శించింది. ఈసందర్భంగా ఎస్. వీరయ్య మీడియాతో మాట్లాడారు. సాగునీటి ప్రాజెక్టుల చరిత్రలో అత్యధికంగా ఖర్చు చేసింది కాళేశ్వరం ప్రాజెక్టుకేనని అన్నారు. అందులో రూ. 18వేల కోట్ల వ్యయంతో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణాన్ని ప్రారంభం చేసి అడ్డగోలుగా అంచనా వ్యయం పెంచేశారని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మించి నాలుగేళ్లు కూడా పూర్తికాకముందే పగుళ్లు తేలాయంటే గత ప్రభుత్వం అత్యంత బాధ్యతరాహిత్యంగా వ్యవహరించడానికి నిదర్శనమని విమర్శించారు. బ్యారేజీ కుంగడానికి డిజైన్ లోపమా.. నిర్మాణ సంస్థ వైఫల్యమా.. అవినీతి వల్లే జరిగిందా? అనేది న్యాయవిచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈప్రాజెక్టును కొనసాగించాలా.. వద్దా.. లేదంటే ప్రాణహిత చేవేళ్ల నిర్మాణం చేపట్టాలా? అని ప్రస్తుత ప్రభుత్వం అంటోందన్నారు. బీఆర్ఎస్ నాయకత్వం బ్యారేజీకి మరమ్మతులు చేయాలంటూ పట్టుబడుతోందన్నారు. ఇలా సమయాన్ని వృథా చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడి, నిర్మాణ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై జేబులు నింపుకున్న విషయం వాస్తవమన్నారు. ఏదేమైనా 16టీఎంసీల నీరు నిల్వ ఉండే బ్యారేజీ నిరుపయోగంగా మారడం వల్ల రైతులకు నష్టం జరుగుతోందన్నారు. బ్యారేజీ పునర్నిర్మాణంపై నిర్ణయం తీసుకొనేలోగా ప్రత్యామ్నాయ పద్ధతిలో నీటిని తరలించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కుంగిపోయిన పిల్లర్లే కాకుండా ఇతర పిల్లర్లు సైతం కుంగిపోయే ప్రమాదం ఉందని అన్నారు. బ్యారేజీకి మరమ్మతులు చేయకుండా నీటిని ఎగువకు తరలించే అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి నీటి తరలింపుపై చర్చించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సాగర్, పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, నాయకులు రాజేందర్, రాజయ్య, శంకర్, శ్రీకాంత్, మల్లన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకులపై కేసు నమోదు

కాటారం, ఏప్రిల్ 8: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులపై కాటారం పోలీసులు కేసు నమోదు చేశారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జి, ఐటీడీఈఈ సత్యబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి, నాయకులు శ్రావణ్, సాయికుమార్, పోచయ్య, సమ్మయ్య, రాజబాబుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

బాధితులకు న్యాయం చేస్తా

ములుగు ఎస్పీ శబరీశ్


బాధితుల సమస్యను తెలుసుకుంటున్న ఎస్పీ

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 8: జిల్లాలోని పోలీస్‌స్టేషన్లలో సమస్య పరిష్కారం కానట్లయితే బాధితులు నేరుగా తనను సంప్రదించొచ్చని, ఫిర్యాదును అనుసరించి తగిన న్యాయం చేస్తానని ఎస్పీ శబరీశ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులను ఎవరైనా పట్టించుకోకపోయినా, తగిన న్యాయం చేసేవిధంగా చర్యలు తీసుకోకపోయినా తన వద్దకు నిర్భయంగా రావాలని అన్నారు. ఫిర్యాదులో వాస్తవం ఉంటే తప్పకుండా న్యాయం చేస్తానని అన్నారు.

ఉగాది శుభాకాంక్షలతో

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15
శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50, 4.00,4.10,7.15,7.35,10.40,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 9.55,1.20,4.05,7.45,11.00
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.35,11.45,1.00,4.15,4.45,7.25,10.50
గలేరియా - పంజాగుట్ట 9.35,11.20,1.00,4.15, 4.55,7.25,7.40,10.50
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50, 6.50,7.15,10.20,10.40
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10
సుధా - శాలిబండ 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,11.00,1.10,4.30,7.50,10.10,11.10
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.55,1.20,4.05,7.45,11.00
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30, 5.00,6.45,9.30,10.00,11.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.00,7.30,8.00,9.00, 10.15,11.15,1.30,2.45, 4.45,8.00,10.45,11.15
స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,11.00,1.15, ...

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | శివశక్తి 70ఎంఎం - కాప్రా
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ రాధిక - కాప్రా
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
బికాస్ - హైటెక్‌సిటీ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినిమాస్ - చందానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినీటౌన్ - మియాపూర్
అట్రియమ్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఎస్‌ఏ నోవు - మల్లాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
జిఎస్ఎమ్ - మదీనగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
నెక్లెస్ సత్య - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
జెమిని 70ఎంఎం - మంచిర్యాల

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ - ఎర్రమంజిల్ | జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ - ముసారాంబాగ్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | అట్రియమ్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట | ఎస్‌ఏ నోవు - మల్లాపూర్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
బికాస్ - హైటెక్‌సిటీ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఉగాది శుభాకాంక్షలతో

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.05,1.05,4.45,7.30,11.10
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.15,1.15,4.25,7.40,10.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.40,1.55,4.50,7.40,11.15
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.55,4.50,7.45,10.10
సుధా - శాలిబండ 11.05,1.30,1.55,4.45,7.35,10.25,11.00
సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.30,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 10.30,2.15,4.30,8.15,10.30
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,11.00

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | నెక్లెస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినిమాస్ - బాలానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్

ఎస్‌ఏ - వరంగల్ | గీతా - నిజామాబాద్ | తిరుమల - మహబూబ్‌నగర్ | భవాని 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ | వేణుమాల్ - నిజామాబాద్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | భువనేశ్వరి 70 - విజా
శ్రీనివాస - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | నేషనల్ 70 - కల్వకుర్తి | మరియు మీ అభిమాన థియేటర్లలో

SHIVA SAI FILMS 9030161717

ఉగాది శుభాకాంక్షలతో

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తారకరామ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50 | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
బికాస్ - హైటెక్‌సిటీ 1.55,8.05 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50 | సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm | సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05 | సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్‌ఏ నోవు - మల్లాపూర్ 5.15pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45am

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ


ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
బికాస్ - హైటెక్‌సిటీ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి | సినీటౌన్ - మియాపూర్
ఎస్‌ఏ నోవు - మల్లాపూర్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట్
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్ర సప్తగిరి 70 - కాచిగూడ 9.15 pm
సినీపోలిస్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15
ఐంజిలి 70 ఎ/సి - సికింద్రాబాద్

పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50 | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35 | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 1.45,7.45
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00 | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,4.25,7.30,10.20 | స్కైమాల్ - సనత్‌నగర్ 7.45 pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30 | సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40 | టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00
అట్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50 | సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30 | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.30,9.30
ఎస్‌ఏ నోవు - మల్లాపూర్ 10.50,4.40,10.30 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30 | ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30 | మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

నీడ కోసం దీన చూపులు

ఘోషిస్తున్న వేద పాఠశాల

- మాడవీధుల నిర్మాణంతో కోల్పోతున్న భవనం
- ధార్మిక భవన్‌లోకి తరలించే ప్రతిపాదన
- ససేమిరా అంటున్న దేవాదాయశాఖ అధికారులు
- మూతపడే దిశగా పాఠశాల
- రోడ్డునపడనున్న విద్యార్థులు

హనుమకొండ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : భద్రకాళి గుడి ప్రాంగణంలో ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న వేద పాఠశాల ప్రత్యామ్నాయ నీడ కోసం పరితపిస్తోంది. ధార్మిక భవన్‌లో కాసింత చోటిస్తే అందులో సర్దుకొనేందుకు సిద్ధపడుతోంది. కానీ దేవాదాయ శాఖ అధికారులే వసతి ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారు. దీనితో వేద పాఠశాల ఉనికి ప్రశ్నార్థకంగా మారనున్నది. అందులో వేదం అభ్యసిస్తున్న విద్యార్థులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడనుంది.

ఎన్నో ఏళ్లుగా...

వరంగల్‌లో సుప్రసిద్ధమైన భద్రకాళి దేవాలయ ప్రాం గణంలో వేద పాఠశాల ఎన్నో ఏళ్లుగా నడుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాల ఆధ్వర్యంలో నడుస్తున్న అయిదు వేద పాఠశాలల్లో ఇది ఒకటి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి వేద పాఠశాల ఇది. వేలాది మంది విద్యా ర్థులను వేదపండితులుగా తీర్చిదిద్దిన ఘన చరిత్ర ఈ పాఠశాలకు ఉంది. ఇక్కడ వేదం నేర్చుకొని వేదపడింతులుగా, అర్చకులుగా అనేక మంది పలు దేవాలయాల్లో స్థిరపడ్డారు.. ఇప్పుడు ఈ పాఠశాల ఉనికికే ప్రమాదం ఏర్పడింది.

కూల్చివేతకు గురికానున్న భవనం

భద్రకాళి దేవాలయం చుట్టూర రూ.30 కోట్ల వ్యయంతో మాడవీధుల నిర్మాణాన్ని చేపట్టింది తెలిసిందే. ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. మాడవీధుల్లో కొంత భాగంగా భద్రకాళి చెరువు మీది నుంచి నిర్మాణం కాగా, మిగతా సగ భాగం ఆలయం వెనుక నుంచి నిర్మాణం కానుంది.. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న వేదపాఠశాల భవనాన్ని తొలగించాల్సిన అనివార్యత ఏర్పడింది. దీంతో పాఠశాలను మరోచోటికి తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యామ్నాయంగా పాఠశాలను ఇటీవల పాతసెంట్రల్ జైలుకు ఎదురుగా నిర్మించిను ధార్మిక భవనంలోకి తరలించాలనే ప్రతిపాదన చేశారు. ఇదే విషయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ సిక్తాపట్నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఈ ఇద్దరు సుముఖత వ్యక్తం చేశారు. కానీ దేవాదాయ శాఖ అధికారులే ససేమిరా అంటున్నట్టు తెలుస్తోంది. పాఠశాల నిర్వహణకు అవసరమైన చోటు భవన్‌లో లేదని, పైగా ఇక్కడ పాఠశాలను నిర్వహిస్తే ఇందులోని కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది విధులకు ఆటంకంగా ఉంటుందన్న సాకులను చూపుతున్నట్టు సమాచారం.

ధార్మిక భవనంలో దొరకని చోటు:

ధార్మిక భవనాన్ని ఇటీవలే రూ.3 కోట్ల వ్యయంతో మూడంతస్తులతో నిర్మించారు. ఇందులో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఉండాల్సిన సమ్మక్క సారలమ్మ జాతర ఈవో కార్యాలయం కూడా ఇందులోనే ఉంది. ఈ మూడు ఆఫీసులకు ఇంత పెద్ద విశాలమైన భవనం అవసరమే లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఆఫీసులకు పోను వేద పాఠశాల నడవడానికి అవసరమైన చాలా స్థలం ఈ భవనంలో ఉంది. అయినా కూడా దేవాదాయ శాఖకు అనుబంధంగా నడుస్తున్న వేద పాఠశాలను తమ దరదాపుల్లోకి రాకుండా అధికారులు అడ్డుపడుతుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ధార్మిక భవనం నిర్మాణంలో భద్రకాళి గుడి నుంచి రూ. కోటి వాడుకున్నారు. మడికొండలోని మెట్టుగుట్ట ఆలయం నుంచి రూ. కోటి, సమ్మక్క సారలమ్మ జాతర దేవస్థానం నుంచి రూ.కోటి వాడుకున్నారు. భద్రకాళి గుడి నిధులు మాత్రం తీసుకుంటారు గానీ ఆ ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించే వేదపాఠశాలకు మాత్రం ధార్మిక భవన్‌లో కాసింత చోటివ్వడానికి నిరాకరిస్తున్న దేవాదాయ శాఖ అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి, కలెక్టర్ ఆదేశాలను సైతం అధికారులు బేఖాతరు చేస్తున్నారు.



మాడవీధుల నిర్మాణంతో తొలగించనున్న భద్రకాళి ప్రాంగణంలో ప్రస్తుతం ఉన్న వేద పాఠశాల భవనం

మంత్రితో పాటు విజిలెన్స్ ఆరా..

ధార్మిక భవనంలో మరో అంతస్తు నిర్మాణానికి మెట్టురామలింగేశ్వర దేవాలయం ఆదాయం నుంచి దేవాదాయశాఖ అధికారులు రూ.50 లక్షలు తీసుకోవడంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీసినట్టు తెలుస్తోంది. 'దేవుడి సొమ్ముకు ఎసరు 'శీర్షికతో సోమవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్త కథనానికి స్పందించిన మంత్రి ఆరా తీసినట్టు సమాచారం. ఇంటలిజెన్స్ అధికారులు సైతం స్పందించారు. ధార్మిక భవనంలో ఫర్నీచర్ కోసం మరో రూ.30 లక్షలను మూడు దేవాలయాల నుంచి తీసుకోవడంపై కూడా వివరాలను సేకరిస్తున్నట్టు సమాచారం. అంతే కాకుండా అంతకు ముందు భద్రకాళి గుడి ప్రాంగణంలోని భవనంలో గతంలో దేవాదాయశాఖ కార్యాలయాల సముదాయంలోని సుమారు రూ.10 లక్షల విలువైన ఫర్నీచర్ ఏమైందనే విషయమై కూడా ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది.

రోడ్డునపడనున్న విద్యార్థులు

ధార్మిక భవనంలో వేదపాఠశాలకు చోటు దొరకని పక్షంలో వేద పాఠశాల నెలవు కోల్పోయి ప్రత్యామ్నాయ మార్గం లేక చివరకు మూతపడే పరిస్థితి ఏర్పడున్నది. దీంతో ఇందులో చదువుకుంటున్న విద్యార్థులు వీధినపడనున్నారు. వాస్తవానికి ఈ వేద పాఠశాలను ఆలయ ప్రాంగణం నుంచి మరో చోటికి తరలించాలనే ప్రతిపాదన ఎప్పటి నుంచో ఉంది. ప్రస్తుత భవనం ఆలయం కట్టకింద లోతట్టున ఉండడంతో భారీ వర్షాలు వచ్చిన ప్రతీసారి ఇందులోకి వరద నీరు ప్రవేశిస్తోంది. విద్యార్థుల పుస్తకాలు, వస్తువులు తడిసిపోతున్నాయి. వరదనీటి ప్రవాహంతో పాములు భవనంలోకి కొట్టుకువస్తున్నాయి. దీనితో భారీ వర్షాలు పడిన ప్రతీ సారి విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. గత సంవత్సరం జూన్‌లో కురిసిన భారీ వర్షాలకు విద్యార్థులు వరదనీటిలో చిక్కుకుపోయారు. అతికష్టం మీద వారిని బయటకు రప్పించారు. కొద్ది రోజులు పాఠశాల మూతపడింది. కొత్త అడ్మిషన్లలో జాప్యం ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో గోరుచుట్టుపై రోకలి పోటులా మాడవీధుల నిర్మాణం వల్ల ఉన్న భవనం కూడా కోల్పోతుండడంతో వేద పాఠశాల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. దాని నిర్వహణపై నీలినీడలు పరుచుకుంటున్నాయి. ఈ క్రమంలో మాడవీధుల నిర్మాణం తర్వాత అనువైన స్థలంలో స్వంత భవనం నిర్మాణం అయ్యే వరకు తాత్కాలికంగా పాఠశాలను ధార్మిక భవన్‌కు తరలించడం ఒక్కటే మార్గంగా కనిపిస్తున్నది. పాఠశాల నిర్వాహకులు అక్కడి మార్చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోగా దేవాదాయ శాఖ అధికారులు మోకాలు అడ్డుతుండడంతో తరలింపుపై అనిశ్చిత పరిస్థితి నెలకొన్నది. మంత్రి కొండ సురేఖ, కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఈ విషయంలో చొరవ తీసుకొని ధార్మిక భవన్‌లోకి వేద పాఠశాల తరలేలా చూడాలని కాకతీయ వారసత్వ పరిరక్షణ కమిటీ కన్వీనర్ చీకటి రాజుతో పాటు పలువురు ధార్మికవేత్తలు, వేదపండితులు కోరుతున్నారు.



కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటా..

మాట్లాడుతున్న అరూరి రమేశ్

- బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్

ధర్మసాగర్, ఏప్రిల్ 8: కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ కంటికి రెప్పాలా కాపాడుకుంటామని వరంగల్ పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. సోమారం ధర్మసాగర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు చట్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మసాగర్, వేలేరు మండలాల విస్తృత స్థాయి సమావేశానికి ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అరూరి రమేశ్ మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తల అందరినీ కలుపుకొని పార్టీ కోసం పని చేస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మోదీ నాయకత్వంలోని బీజేపీలో చేరానన్నారు. మాజీ మంత్రి విజయ రామారావు మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, ప్రధాన మంత్రి చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. మాజీ మేయర్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూబీజేపీ 400సీట్లు గెలిచే అవకాశం ఉందన్నారు. కడియం శ్రీహరి బిడ్డ కోసం నీతి మాలిన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ పేదవాడికి న్యాయం చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. ఎంపీ అభ్యర్థి రమేశ్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆనంతరం తాటికాయల గ్రామానికి చెందిన యువకులు అరూరి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విజయరావు, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధురాలి మృతి



బొమ్మగాని నిర్మల (ఫైల్)

జనగామ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): వడదెబ్బతో వృద్ధురాలు మృతిచెందిన సంఘటన జనగామ జిల్లాకేంద్రంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాకేంద్రంలోని సంజయ్‌నగర్‌కు చెందిన బొమ్మగాని నిర్మల (65) స్థానికంగా ఓ హోటల్‌లో పనిచేస్తోంది. ఇంటి నుంచి హోటల్‌కు రోజు నడుచుకుంటూ వెళ్లి వచ్చేది. ఈ క్రమంలో రెండు క్రితం హోటల్ నుంచి ఇంటికి ఎండలో నడుకుంటూ రాగా అస్వస్థతకు గురైంది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స చేయించారు. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి పరిస్థితి విషమించడంతో స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందింది. మృతురాలి కుమారుడు శ్రీకాంత్‌గౌడ్ ఓ దిన పత్రికలో రిపోర్టరుగా పనిచేస్తున్నాడు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పలువురి పరామర్శ

వడదెబ్బతో మృతిచెందిన నిర్మల కుమారుడు శ్రీకాంత్‌గౌడ్‌ను కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎంతో పాటు పలు పార్టీల నాయకులు, జర్నలిస్టులు పరామర్శించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మేడ శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు రాంచందర్, జక్కుల అనిత, సీపీఎం భువనగిరి అభ్యర్థి ఎండి.జహంగీర్, సీపీఎం నేతలు బూడిద గోపి, జోగు ప్రకాశ్ తదితరులు పరామర్శించారు. శ్రీకాంత్‌గౌడ్‌కు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఫోన్ ద్వారా సంతాపం తెలిపారు. శ్రీకాంత్‌గౌడ్ ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో జనగామ జర్నలిస్టులు, పలువురు నేతలు ఆర్థికసాయం అందించారు.

పెళ్లింట విషాదం.. విద్యుదాఘాతంతో రైతు మృతి



చందర్ (ఫైల్)

ఖానాపురం, ఏప్రిల్ 8 : పెళ్లింట విషాదం నెలకొంది.. ఈనెల 24న కుమారుడి వివాహం కోసం ఏర్పాట్లు చేస్తుండగా.. విద్యుదాఘాతంతో సోమవారం రైతు మృత్యువాత పడడంతో ఖానాపురం మండలం కొడ్తిమాట్‌తండాలో విషాదం నెలకొంది. పోలీసుల కథనం ప్రకారం..

కొడ్తిమాట్‌తండాలకు చెందిన బానోతు చందర్(52)కు భార్య ఇద్దరు కుమారులున్నారు. కాగా, తనకున్న రెండున్నర ఎకరాల్లో మొక్కజొన్న, అపరాల సాగు చేస్తున్నాడు. పంటకు తన వ్యవసాయ బావి నీరు సరిపోకపోవడంతో సమీపంలో ఉన్న తన చిన్నాన్న(సమీప బంధువు) బావి నుంచి కొన్ని రోజులుగా నీటిని వాడుకుంటున్నాడు. రోజులాగే మోటార్ స్టాటర్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కాసేపటికి సమీపంలోని రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతుడి భార్య హచ్చమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపారు. చందర్ చిన్నకుమారుడు శివకు ఈనెల 24 వివాహం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. బట్టలు, బంగారం కొనుగోలు చేశారు. పెండ్లి పనుల్లో ఉండగానే చందర్ మృతి చెందడంతో పెళ్లింట్లో విషాదం నెలకొంది.

బైక్ అదుపు తప్పి ఒకరి మృతి



శివ (ఫైల్)

చిట్యాల, ఏప్రిల్ 8: ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతిచెందిన సంఘటన చిట్యాల మండలం ముచినిపర్తి శివారు వెంకటేశ్వర్లపల్లిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ మండలం కొడవటంచ గ్రామానికి చెందిన నాగుల శివ (26) వ్యక్తిగత పని నిమిత్తం గణపురం మండలం కర్కపల్లికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈక్రమంలో వెంకటేశ్వర్లపల్లి గ్రామ శివారులో ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘన స్థలాన్ని ఎస్సై-2 షాఖాన్ సందర్శించి వివరాలు సేకరించారు. మృతుడికి భార్య లావణ్య, మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య



మృతురాలు నాగమణి

నర్మెట, ఏప్రిల్ 8 : పురుగుల మందు తాగి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని లోక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని హన్మచంద్రుతండాలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం హన్మచంద్రుతండాకు చెందిన బానోతు వేణు నాగమణి(21) భార్యభర్తలకు గత కొద్ది రోజులుగా గొడవ జరుగుతోంది. ఈ క్రమంలో సోమవారం గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన నాగమణి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎక్కువ మోతాదులో తాగడంతో ఇంట్లోనే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. నాగమణి మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నాగమణి మృతికి భర్త వేణు వేధింపులే కారణమని, కొట్టి చంపి ఉంటాడని మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. మృతురాలికి మూడు నెలల చిన్న బాబు ఉన్నాడు. భర్త వేణుపై చర్యలు తీసుకోవాలని జనగామ ఏరియా ఆస్పత్రి ఎదుట మృతురాలు బంధువులు గొడవ చేసినట్లు సమాచారం. ఈ విషయమై ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్‌ను వివరణ అడుగగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఐస్‌క్రీంలో ఎలాంటి వ్యర్థ పదార్థాలు కలుపలేదు

- జిల్లా సహాయ ఆహార నియంత్రణాధికారి

నెక్కొండ, ఏప్రిల్ 8 : నెక్కొండలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఐస్‌క్రీం బండిలో వ్యర్థ పదార్థాలు (మూత్రం, వీర్యం) కలిపి అమ్ముతున్నట్లు సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం అవాస్తవమని జిల్లా సహాయ ఆహార నియంత్రణాధికారి పి.అమృతశ్రీ సోమవారం రాత్రి తెలిపారు. ఐస్‌క్రీంలో వ్యర్థ పదార్థాలను కలిపి అమ్ముతున్న విషయమై జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 19న బండి యజమాని కాలురాంపై పోలీసు కేసు నమోదు చేయడంతో పాటు అతను విక్రయించిన ఐస్‌క్రీం సంబంధించి నాలుగు నమూనాలను సేకరించి రాష్ట్ర ఆహార ప్రయోగశాల హైదరాబాద్‌కు పరీక్షల నిమిత్తం పంపించామన్నారు. కానీ ఐస్‌క్రీం పదార్థాలో (మనిషికి సంబంధించి మూత్రం, వీర్యం) ఎలాంటి వ్యర్థాలు కలువలేదని ల్యాబ్ అధికారులు తెల్పినట్లు చెప్పారు. సామాజిక మాధ్యమంలో వచ్చే వీడియోలను సరైన పద్ధతిలో నిర్ధారించుకొని, ఆహార అధీకృత అధికారుల తనిఖీల తర్వాత ప్రజలు నమ్మాలన్నారు.

హేమాచలుడిని దర్శించుకున్న సీసీఎఫ్



సీసీఎఫ్‌కు స్వాగతం పలుకుతున్న అర్చకులు

మంగపేట, ఏప్రిల్, 8: మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని కాళేశ్వరం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) ప్రభాకర్ సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు రాజశేఖరశర్మ, రాఘవాచార్యులు, ఈశ్వర్‌చంద్ శర్మ స్వాగతం పలికారు. గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించారు.సీసీఎఫ్ వెంట తాడ్వాయి ఎఫ్ఆర్వో సత్తయ్య, మంగపేట డిప్యూటీ రెంజర్ కోటేశ్వర్, ఇతర ఫారెస్ట్ ఉద్యోగులు ఉన్నారు.

నేటినుంచి భద్రకాళి ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు

వరంగల్ కల్చరల్, ఏప్రిల్ 8 : వరంగల్ నగరంలోని భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో వసంత నవరాత్రి మహోత్సవాలు నేటి నుంచి 17వ తేది వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీక్రోధి నామ సంవత్సరం ఉగాది రోజున మంగళవారం అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించడంతో నవరాత్రి రథం ప్రారంభమవుతుందన్నారు. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ తన సృష్టిని పూర్తి చేశాడని శ్రీభద్రకాళి అమ్మవారే బ్రహ్మ స్వరూపమని వసంత నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని పూజిస్తే అన్ని శుభాలు కలుగుతాయని తెలిపారు.

ఎంజీఎంలో రేడియాలజీ విభాగంలో ఆగిన సేవలు

వరంగల్ మెడికల్, ఏప్రిల్ 8 : వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లో సోమవారం డిజిటల్ ఎక్స్‌రే మిషన్ పని చేయక రోగులు ఇబ్బంది పడ్డారు. ఆస్పత్రి రేడియాలజీ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఎక్స్‌రే మిషన్‌లో డిజిటల్ ఎక్స్‌రే మిషన్ ఒకటి మాత్రమే గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తోంది. మరో రెండు మిషన్లు ఉన్నా అవి మొబైల్ ఎక్సరే కావడంతో సేవలు అంతంత మాత్రంగానే పని చేస్తున్నాయి. సోవవారం ఓపీ, ఐపీ రోగులు అధికంగా రావడంతో ఎక్స్‌రే మిషన్లు పని చేయక ఇబ్బంది పడ్డారు. చివరకు మొబైల్ ఏక్సేంజ్ మిషన్‌పై ఎమర్జెన్సీ రోగులకు ఎక్స్‌రేలు తీశారు. పనిచేయని డిజిటల్ ఎక్సరే మిషన్‌ను రిపేర్ చేయిస్తామని అధికారులు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

వరంగల్ క్రైం, ఏప్రిల్ 8: హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిసరాల్లో రూ.13 లక్షల విలువైన పీడీఎస్ బియ్యాన్ని రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. స్టేషన్ పరిధిలో పెద్దఎత్తున పీడీఎస్ రైస్ దందా నడుస్తుందనే సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం నిఘా వేసి బియ్యం తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ నగరానికి చెందిన జన్ను అనిల్ అనే వ్యక్తి వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పీడీఎస్ రైస్ సేకరించి లారీలో మహారాష్ట్రకు తరలించేందుకు యత్నిస్తున్న క్రమంలో పట్టుకున్నారు. 680 బ్యాగులతో కూడిన లారీని స్టేషన్‌కు తరలించి డ్రైవర్ సునిల్‌ను, అక్రమ దందా చేస్తున్న అనిల్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ విషయన్ని హసన్‌పర్తి పోలీసులు ధృవీకరించారు.

అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 8 : వాట్సాప్ లింకు ఓపెన్ ద్వారా వచ్చే డబ్బులకు ఆశపడి ఓ వ్యక్తి డబ్బులు పోగొట్టుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. రాయపురకు చెందిన మహ్మద్ ఇబ్రహీం ఓ వాట్సాప్ గ్రూప్‌లో వచ్చిన లింక్‌ను ఓపెన్ చేయగా టెలిగ్రామ్ ఐడికి కనెక్ట్ అయ్యాడు. అటు నుంచి గుర్తుతెలియని వ్యక్తి కంపెనీ మేనేజర్‌గా చాట్ చేసి ట్రేడింగ్ ద్వారా డబ్బులను డబుల్ చేసుకోవచ్చని ఆశ కల్పించాడు. వారిచ్చిన ఐడికి మూడు దశలో 7,000 ట్రాన్స్‌ఫర్ చేయగా తిరిగి 8,327 రూపాయలు ఇబ్రహీంకు ట్రాన్స్‌ఫర్ చేశారు. తర్వాత ఇన్వెస్ట్ చేయమని చాట్ చేయగా 5,000 ట్రాన్స్‌ఫర్ చేశాడు. ఇంకొక 30,000 చేస్తే విత్ డ్రా ఆప్షన్ వస్తుందని చెప్పగా 30,000 ట్రాన్స్‌ఫర్ చేశాడు. అయినా విత్ డ్రా ఆప్షన్ రాకుండా మరోక సారి డబ్బులు ఇన్వెస్ట్ చేయాలని అడగడంతో మోసపోయినని గ్రహించిన బాధితుడు హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పున్నేలులో మద్యం పట్టివేత

ఐనవోలు, ఏప్రిల్ 8 : అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై అనిల్ కుమార్ కథనం ప్రకారం పున్నేలు గ్రామంలో రావుల రాజు అనే వ్యక్తి తన ఇంట్లో మద్యం నిల్వచేసి విక్రయిస్తుండగా తనిఖీలు నిర్వహించి రూ.7821 వేల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఆయనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అందరికీ విద్య ప్రభుత్వ బాధ్యత

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నత విద్యకు దూరం
- వర్సిటీలకు యూజీసీ నిధులు తగ్గాయి..
- ప్రముఖ సామాజిక వేత్త, ప్రొఫెసర్ హరగోపాల్
- కేయూలో ఉన్నత విద్యపై సింపోజియం

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 8 : అందరికీ విద్య ప్రభుత్వ బాధ్యతని ప్రముఖ సామాజిక వేత్త, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రిటైర్డు ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. సోమవారం కేయూ సెనెట్ హాల్‌లో కేయూ రిటైర్డు ప్రొఫెసర్ల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎ.సదానంద అధ్యక్షతన సింపోజియం నిర్వహించారు. 'తెలంగాణలో ఉన్నత విద్య ప్రస్తుత పరిస్థితులు-బలోపేతం చేయడానికి అనుసరించాల్సిన విధానాలు' అనే అంశంపై హరగోపాల్ మాట్లాడారు. ప్రభుత్వాలు మారినప్పటికీ విద్యకు బడ్జెట్‌లో నిధులు పెంచడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఉన్నత విద్యకు దూరం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూజీసీ నిధులు బాగా తగ్గించారని చెప్పారు. పరిశోధన ప్రాజెక్టులు నిధుల లేమితో ఇబ్బందులు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్య ప్రైవేట్, వాణిజ్యపరం కావడంతో తరువాతి తరం వారు సేవ దృక్పథాన్ని మరిచి వాణిజ్య పరంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రపంచ బ్యాంకు నిబంధనల మేరకు విద్య ప్రైవేట్ పరం అవుతోందని హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గత కొన్నేళ్ళుగా విద్య రంగంపై ప్రభుత్వాలు నియమించిన కమిటీలు వాటి సిఫార్సులను వివరించారు. ప్రపంచంలో నిరంతరం ఎదురవుతున్న పోటీలకు దీటుగా ప్రభుత్వ విద్య సంస్థలుండాలని అన్నారు.

రాష్ట్రంలో విద్య రంగంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో ప్రగతి ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి అన్నారు. రాష్ట్రంలోని 99 డిగ్రీ కళాశాలలు న్యాక్ గ్రేడింగ్ పొందాయని చెప్పారు. దేశంలో బెస్ట్ ప్రాక్టీస్‌గా దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ నిలుస్తోందని చెప్పారు. అన్ని కళాశాలల్లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలవుతున్నాయని చెప్పారు. విద్య లక్ష్యం విద్యార్థి వికాసం, ఉపాధి, ఆత్మ విశ్వాసం కావాలని కోరారు. కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్య రంగ పురోగతికి ప్రభుత్వాలు చాలా కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ స్పష్టత రాలేదని వివరించారు. 75 ఏళ్ళ భారతంలో గుణాత్మక విద్య అందించలేకపోతున్నామని అవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తక్కువగా ఉందన్నారు. వర్సిటీలు క్రాస్ రోడ్డులో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూజీసీ రిటైర్డు చైర్మన్ సుఖదేవ్ థోరట్ జూమ్ వెబ్‌సైట్‌లో సమావేశంలో మాట్లాడారు. యూజీసీ బడ్జెట్ కోత ఉందని చెప్పారు. ప్రభుత్వం పరిశోధనలకు, ప్రాజెక్టులకు నిధులు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ అకాడమి ఆఫ్ సైన్స్ అధ్యక్షుడు డాక్టర్ సీహెచ్. మోహన్‌రావు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలు స్టూడెంట్స్ కేంద్రంగా ఉండాలని అన్నారు. జీడీపీలో విద్య రంగానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని అన్నారు. సమావేశంలో విశ్రాంత ప్రొఫెసర్ల సంఘం జనరల్ సెక్రటరీ ప్రొఫెసర్ వడ్డె రవీందర్, ఎస్డీఎల్‌సీఈ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వీరన్ననాయక్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, హైయర్ ఎడ్యుకేషన్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ టి.పాపిరెడ్డి, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్‌నారాయణ, ప్రొఫెసర్ ఇక్బాల్ అలీ, ప్రొఫెసర్ తాటం శ్రీనివాస్, ప్రొఫెసర్ గాదె దయాకర్, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, చింత సమ్మయ్య, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్, కృష్ణమాచారి, సంజీవరెడ్డి, సాయిలు, దీపాజ్యోతి, రామస్వామి, ఇంద్రాసేనారెడ్డి, రామిరెడ్డి, కట్ల రాజేందర్, ప్రొఫెసర్ కె.కాత్యాయని విద్మహే, రాంనాథ్‌కిషన్, సక్రియా, ప్రొఫెసర్ శోభ, ఎఆర్ పెండ్లి అశోక్‌బాబు పాల్గొన్నారు.

16న 'స్వీప్' ఆధ్వర్యంలో 5కే రన్



మాట్లాడుతున్న ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 8 : ఓటు హక్కు కలిగిన ఓటర్లు ఎన్నికల్లో ఓటు వేసే విధంగా చైతన్యవంతం చేసేలా స్వీప్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన 5కే రన్ నిర్వహించనున్నట్లు ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తెలిపారు కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 5కే రన్ కార్యక్రమ నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ 16న ఉదయం 6 గంటలకు హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం నుండి రన్ ప్రారంభమై హనుమకొండ కలెక్టరేట్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ పరుగులో విద్యార్థులు, యువత, అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 5కే రన్ విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా యువజన, క్రీడల అధికారి అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా

18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో సోమవారం కొత్త ఓటర్ల నమోదు, ఓటింగ్ శాతాన్ని పెంచడంపై విద్యార్థులకు స్వీప్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తప్పకుండా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, స్వీప్ నోడల్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్, కేడీసీ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, డీఎల్‌పీవో సుదర్శన్, ఎంపీవో రవిబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వినోద్‌రావు పాల్గొన్నారు.

గంజాయి రవాణాను అరికట్టాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో మల్టీజోన్-1 ఐజీ రంగనాథ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ శబరీశ్, అధికారులు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 8: ములుగులో జిల్లాలో గంజాయి రవాణాను అరికట్టాలని మల్టీజోన్-1 ఐజీ ఎ.వి.రంగనాథ్ అన్నారు. ఎన్‌డీపీఎస్‌పై ములుగులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శబరీశ్, జిల్లా పోలీస్ అధికారులతో ఐజీ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్‌డీపీఎస్ కేసుల నమోదు, డ్రగ్స్ సరఫరా నిలుపుదలకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటుచేసి ఇప్పటికే 757.625 కిలోల గంజాయిని పట్టుకుని ధ్వంసం చేశామని, తెలిపారు. ఇటీవల మరిన్ని కేసులు నమోదు చేశామని అన్నారు. గంజాయి సరఫరాను అడ్డుకునే లక్ష్యంగా అంతర్రాష్ట్ర, జిల్లా రహదారుల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీలకు గంజాయి వాడకం పట్ల కలిగే దుష్ఫలితాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐజీకి వివరించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో ఏటూరునాగారం ఏఎస్పీ గీతే మహేష్ బాబాసాహెబ్, ములుగు డీఎస్పీ రవీందర్, డీసీఆర్బీ డీఎస్పీ రాములు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, ములుగు, ఏటూరునాగారం, పస్రా సీఐలు రంజిత్‌కుమార్, రాజు, శంకర్, సీసీఎస్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు వెంకటేశ్వర్, రాజు, కమలాకర్, కృష్ణప్రసాద్, రవికుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాలకు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 8: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో మే 1 నుంచి 31 వరకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీవైఎస్‌వో అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నెల రోజుల పాటు ఉచితంగా నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరంలో 4వ తరగతి నుంచి ఇంటర్ చదువుతున్న బాలబాలికలు పాల్గొనవచ్చన్నారు. ఈ శిబిరాల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన సీనియర్ క్రీడాకారులు, పీడీలు, పీఈటీలు ఈ నెల 25వ తేదీ వరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఇండోర్ స్టేడియంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హనుమకొండ జేఎన్ఎస్‌లో వివిధ క్రీడా అంశాల్లో నిర్వహించనున్న వేసవి శిక్షణ శిబిరంలో పే అండ్ ప్లే పద్ధతిన ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అశోక్ సూచించారు.

యూనివర్సిటీలకు ఉద్యమకారుల పేర్లు పెట్టాలి

సామాజికవేత్త కంచె ఐలయ్య

ములుగు, ఏప్రిల్ 8: రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలకు ఉద్యమకారుల పేర్లు పెట్టాలని సామాజికవేత్త కంచెఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి సమ్మక్క, సారక్క పేరు పెట్టడం అభినందనీయమన్నారు. సోమవారం ఆయన ములుగు సమీపంలోగల యూనివర్సిటీ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. జాతీయ గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేసి త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. ఇక్కడి నుంచి ప్రపంచం మెచ్చే మేధావులుగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. జనం కోసం పోరాడి అమరులైన 13వ శతాబ్దానికి చెందిన సమ్మక్క, సారక్కలను కేంద్ర ప్రభుత్వం గుర్తించడం శుభపరిణామమన్నారు. అదేవిధంగా కోఠి మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ లేదా సావిత్రిబాయి పూలే పేరును పెట్టాలని కోరారు. ఆయన వెంట న్యాయవాది సుధాకర్, ప్రొఫెసర్ రామ్‌షెఫర్డ్, లెక్చరర్ రవీందర్, సామాజిక కార్యకర్త ముంజాల భిక్షపతి, గూడూరు మహిపాల్‌రెడ్డి ఉన్నారు.



ట్రైబల్ వర్సిటీ స్థలం వద్ద కంచె ఐలయ్య బృందం

కేంద్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ, ఏప్రిల్ 8: పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజారిటీతో గెలపించి కేంద్రంలోనూ ఆ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విజ్ఞప్తి చేశారు. గోరికొత్తపల్లి మండల కేంద్రంలో వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చుతామన్నారు. అధికారంలో ఉండికూడా గత ఎమ్మెల్యే చెరువుల మరమ్మతులను పట్టించుకోలేదని విమర్శించారు. తాను గెలిచాకనే 100పడకల ఆస్పత్రికి స్కానింగ్ యంత్రాలు తీసుకొచ్చానని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నామని తెలిపారు. కడియం కావ్య మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరి తప్పు చేశామని అర్థమయ్యే కాంగ్రెస్‌లోకి చేరానని అన్నారు. తనకు తన తండ్రి కడియం శ్రీహరి రాజకీయ జీవితమే ఆదర్శమన్నారు. మచ్చ లేని రాజకీయ నేతగా ఆయన పేరు సంపాదించుకున్నారని అన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సయ్య, రాష్ట్ర నాయకుడు ఎన్.సంపత్‌రావు, కటంగూరి రాంనర్సింహారెడ్డి, ఎంపీపీ పున్నం లక్ష్మి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కిష్టయ్య, నాయకులు సూరం వీరెందర్, మేకల భిక్షపతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దు

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



ప్రజా దివస్‌లో ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ ఖరే

కృష్ణకాలనీ (భూపాలపల్లి), ఏప్రిల్ 8: ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచొద్దని ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులతో ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. భూపాలపల్లిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. సివిల్ సమస్యలను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ శాంతభద్రతలు, ఇతర సమస్యలపై బాధితులు సమర్పించే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాదివస్‌లో ఎస్పీకి 12 మంది ఫిర్యాలు సమర్పించారు.

మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టాలి

మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై పోలీసు శాఖ ముద్రించిన పోస్టర్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతోందన్నారు. యువత వాటికి బానిసలైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్య దెబ్బతింటుందని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్, టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.

శిశు మరణాలను అరికట్టాలి

భూపాలపల్లి కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 8: శిశు మరణాలను అరికట్టాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శిశు మరణాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమ అధికారులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. 2022 నుంచి 2024 వరకు మరణించిన చిన్నారుల జాబితా ఆధారంగా ఆయా ప్రాంతాల్లో పకడ్బందీగా చర్యలు చేపటాలన్నారు. ఆశా, ఏఎన్ఎం, అంగన్‌వాడీ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ద్వారా శిశు మరణాలు తగ్గించేందుకు తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎంహెచ్ మధుసూదన్, ఐసీడీఎస్ పీడీ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

బిల్లుల వివరాలు తెలపండి

రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ పనులకు సంబంధించిన బిల్లుల వివరాలను వారంలోగా అందజేయాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పెండింగ్ బిల్లుల పై సమీక్షించారు. రేగొండ, గోరికొత్తపల్లి మండలంలోని 35 గ్రామపంచాయతీలకు చెందిన మాజీ సర్పంచులు ఉపాధిహామీ పథకం ద్వారా చేసిన పనులకు బిల్లులు రావడంలేదని వినతిపత్రం అందజేశారని, వారు చేసిన పనులకు సంబంధించిన వివరాలు అందజేస్తే బిల్లులు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మొక్కలు నాటేందుకు నర్సరీల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ఈసంవత్సరం 30లక్షల మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 54 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశామన్నారు. మొక్కలు చనిపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో నరేష్, డీపీవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుల అరెస్టు

ఏటూరునాగారం రూరల్, ఏప్రిల్ 8: ఏటూరునాగారం ఎక్సైజ్ స్టేషన్‌పరిధిలో గుడుంబా విక్రయాలు చేపడుతున్న 13 మందిని అరెస్టు చేసి బైండోవర్ పరిచినట్లు ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో బైండోవర్‌కు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. వెంకటాపురం(నూగూరు), మంగపేట, ఏటూరునాగారం పరిధిలో 13 మంది గతంలో గుడుంబా విక్రయిస్తూ పట్టుబడి కేసులు పెట్టిన వారిని ఆయా మండలాల తహసీల్దార్ల ఎదుట బైండోవర్ పరిచినట్లు తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలు చేపడితే బైండోవర్ నిబంధన ఉల్లంఘన కింద వారికి రెండు సంవత్సరాల జైలు లేదా రూ.2లక్షల జరిమానా విధిస్తారని వివరించారు.

వెంకట్రావు చేరికపై సమాచారం లేదు

భద్రాద్రి డీసీసీ అధ్యక్షుడు వీరయ్య

వాజేడు, ఏప్రిల్ 8: భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరినట్టు తనకు సమాచారం లేదని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగుడెం జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య స్పష్టం చేశారు. మండలంలోని చంద్రు పట్లలో ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరుతో మాట్లాడారు. తెల్లం వెంకట్రావు చేరికపై తనకు సమాచారం లేదని, పార్టీ నాయకత్వం కూడా తనను సంప్రదించలేదని అన్నారు. ఎమ్మెల్యే వెంకట్రావు నిలకడలేని వ్యక్తి అని అన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తానని ఎవరూ వచ్చినా స్వాగతిస్తానని అన్నారు. కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటమికి కారణాలు తెలుసుకున్నానన్నారు. వెన్నుపోటు రాజకీయాలతో ఓటమి చెందానని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచి ఉంటే కచ్చితంగా మంత్రి అయ్యేవాడినని, నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేసేవాడినని అన్నారు. ఏదేమైనప్పటికీ తన ప్రయాణం కాంగ్రెస్‌తోనే కొనసాగుతుందని చెప్పారు. వాజేడు ప్రజలు తనను అన్ని విధాలా ఆదరించారన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లె డెనార్జునరావు, నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు, నల్లాపు దుర్గాప్రసాద్, పూనెం రాంబాబు, మురహరి, కొలిపుడి వరుణ్ తదితరులు ఉన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న పొదెం వీరయ్య

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా డెనార్జునరావు

వాజేడు, ఏప్రిల్ 8: కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా బొల్లె డెనార్జునరావును ఆ పార్టీ నాయకత్వం ఖరారు చేసింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగుడెం డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. అధ్యక్షుడి మార్పు గత ఏడాది జూన్‌లోనే జరగగా కొన్ని అనివార్య కారణాల వల్ల ప్రకటించలేదని వీరయ్య తెలిపారు. వాజేడు మండల చరిత్రలో కాంగ్రెస్ నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అధ్యక్ష పదవి వరించడం ఇదే మొదటిసారి. అధ్యక్షుడిగా నియామకం పొందిన డెనార్జునరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు!

నెలరోజుల క్రితం బంగారు విగ్రహం లభ్యం?



గుప్తనిధుల కోసం తవ్విన ఆనవాలు

చిట్యాల, ఏప్రిల్ 8: మండల పరిధి వరికోల్‌పల్లి గ్రామ శివారు నందులబోడు గుట్టలో పురాతన బంగారు విగ్రహం లభ్యమైనట్లు ప్రచారం జరుగుతోంది. గ్రామానికి చెందిన ఆరుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక పూజారితో ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష్మీనరసింహస్వామి బంగారు విగ్రహాన్ని మహారాష్ట్రలో విక్రయించినట్లు సమాచారం.

గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో గత నెల రోజుల క్రితం అర్ధరాత్రి అగోరా పూజారితో నందులబోడు గుట్ట ప్రాంతానికి చేరుకున్నారని పలువురు అంటున్నారు. పక్కనే మిర్చి కల్లాల వద్ద కాపలాగా ఉన్న మరో ముగ్గురు కేకలు వేయడంతో వారిని మచ్చిక చేసుకుని జంతు బలితో పూజలు చేసి మూడు అడుగుల బంగారు విగ్రహాన్ని తమ వెంట తీసుకువెళ్లారని సమాచారం. మొదటగా ఆంధ్రప్రదేశ్, ఆ తర్వాత మహారాష్ట్రకు చెందిన వ్యక్తులతో సుమారు రూ. 8కోట్లకు బేరం కుదుర్చుకున్నట్లు వినికిడి. ఈక్రమంలో నెల గడిచిన మిర్చి కల్లాల కాపలాదారులకు వాటా ఇవ్వకపోవడంతో గుప్తనిధుల విషయం బయటకుపొక్కినట్లు సమాచారం. దీంతో కొద్దిరోజులుగా కొంత మంది స్థానికులు సైతం రాత్రి వేళల్లో నందులబోడు ప్రాంతంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు కొనసాగిస్తున్నారు.

పోలీసుల దర్యాప్తు షురూ?

వరికోల్‌పల్లి శివారు నందులబోడు గుట్టపై గుప్త నిధుల తవ్వకాలు మండల వ్యాప్తంగా చర్చనీయాంశం కావడంతో స్థానిక పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేసినట్లు సమాచారం. స్థానికుల ద్వారా గుప్తనిధుల తవ్వకాల్లో పాలుపంచుకున్న వ్యక్తుల సమాచారం తెలుసుకుని కూపీ లాగుతున్నట్లు తెలిసింది.

మాదిగలను అణచివేస్తే సహించం : ఎమ్మార్పీఎస్

ఏటూరునాగారం, ఏప్రిల్ 8: మాదిగలను అణచివేస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి కరుణాకర్ మాదిగ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 163 జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ నాయకులు బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలు ఉంటే ఒక్కటి కూడా మాదిగలకు కాంగ్రెస్ కేటాయించక పోవడం దారుణమన్నారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తన మాల కులస్థులకే ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా మాదిగల వ్యతిరేకి అని విమర్శించారు. మాదిగ జనాభా 75 శాతం ఉన్న వారికి ఇవ్వాల్సి మూడు స్థానాల్లో కనీసం రెండు కూడా కేటాయించలేదని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శాంబాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతనిధి గజ్జల ప్రసాద్, ఏటూరునాగారం సబ్ డివిజన్ ఇన్చార్జి ఎంపల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆతుకూరి లక్ష్మణ్, మంగపేట మండల అధ్యక్షుడు ఎంపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు గుర్రిళ్ల సురేష్, ఆతుకూరి శ్రీరాములు. చిన్న శ్రీను పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల, ఏప్రిల్ 8: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ శివారులో 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తరలిస్తున్న బొలెరొ వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై జి.శ్రావణ్‌కుమార్ తెలిపారు.

సోమవారం వాహన తనిఖీలు చేపట్టగా రేషన్ బియ్యం లభించినట్లు పేర్కొన్నారు. జూకల్లు గ్రామానికి చెందిన వ్యాపారి సౌడ కిషన్, డ్రైవర్ చిలపాక అంజిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

భూపాలపల్లి కలెక్టరేట్, ఏప్రిల్ 8: వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రత్యేక అధికారి గోపి అన్నారు. సమీకృత కలెక్టరేట్‌లో జిల్లాలో తాగునీటి సరఫరాపై అధికారులతో ఆయన సోమవారం సమావేశమయ్యారు. తాగునీటి సమస్యలపై సమీక్షించారు. తాగునీటి సరఫరాపై జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ముందుకు వెళ్తోందని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కరమయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రిడ్, బోర్ వెల్స్ సమస్య వచ్చిన ప్రత్యామ్నాయంగా మంచినీటి సరఫరా జరిగేలా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రిడ్, పంచాయరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అవసరాలను గుర్తించాలి

టేకుమట్ల, ఏప్రిల్ 8: అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అవసరాలను గుర్తించి అధికారులకు నివేదికలు అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఏఈ రాజయ్య సూచించారు. మండలంలోని రామక్రిష్టాపూర్(టి) గ్రామంలోని విద్యా వనరుల కేంద్రంలో పాఠశాల కమిటీ సభ్యులతోపాటు గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల అధ్యక్షురాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పంచాయితీ రాజ్ ఏఈ రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన అవసరాలను గుర్తించి అధికారులకు అందజేస్తే నిధులు మంజూరవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాల పోరాట సమితి కమిటీలు రద్దు

వెంకటాపూర్(రామప్ప), ఏప్రిల్ 8: తెలంగాణ మాలపోరాట సమితి(టీఎంపీఎస్) కమిటీలను రద్దు చేస్తున్నట్టు వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో బూత్ కమిటీల నుంచి రాష్ట్ర కమిటీల వరకు ఎన్నుకోనున్నట్టు పేర్కొన్నారు. ఉమ్మడి పది జిల్లాలకు ఇన్‌చార్జిలను నియమించినట్లు తెలిపారు. ఆదిలాబాద్‌కు అంకేశ్వరపు రమేష్, నిజామాబాద్‌కు శ్రీరాముల ఫైడి, కరీంనగర్‌కు బోగం నర్సయ్య, మెదక్‌కు దాసరి రాజు, వరంగల్‌కు మేడిపల్లి రాణి, ఖమ్మంకు దామళ్ల దేవకరుణ, నల్లగొండకు గునిగంటి రమేష్, హైదరాబాద్‌కు తరాల శంకర్‌రావు, రంగారెడ్డికి అర్ల శంకర్, మహబూబ్‌నగర్‌కు మెరుగు నర్సింహస్వామిలను నియమించినట్లు వివరించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 8: విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని ఏటీడీవో దేశిరాం అన్నారు. మండలంలోని లక్ష్మీనగరం బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీలో సీట్లు సాధించిన సందర్భంగా సోమవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. అనంతరం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీలో సీట్లు సాధించిన 11మంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సావిత్రి, ఉపాధ్యాయులు నాగరాజు, ఆనందరావు, జుమ్కీలాల్, బుల్లిబాబు, సత్యవతి, రామ్మూర్తి, రమణరావు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణంలో చోరీ

మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 8: మండల కేంద్రంలోని మద్యం దుకాణంలో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. సోమవారం సమాచారం అందడంతో పరిశీలించినట్లు చెప్పారు. రూ. 50 వేలు అపహరణకు గురైనట్లు షాపు నిర్వాహకుడు సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

మహదేవపూర్ రూరల్, ఏప్రిల్ 8 : ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొన్న సంఘటన మండలంలోని ఇప్పలబోరు సమీపంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. కాళేశ్వరం నుంచి పల్గుల మార్గంలో లోడ్‌చేసి ఉన్న లారీని మరో లారీ ఢీకొంది. దీంతో ఆగి ఉన్న లారీ నుజ్జునుజ్జు అయ్యింది. ఢీకొన్న లారీ డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. దీనిపై కాళేశ్వరం ఎస్సైని సంప్రదించగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

గణపురం, ఏప్రిల్ 8: అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేయాలని ఎంపీపీ కావటి రజిత అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో విద్యుత్, తాగునీరు సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరాఫరా చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలన్నారు. ఉపాధి పనులను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీవో భాస్కర్, వైస్ ఎంపీపీ అశోక్, ఎంపీటీసీలు, పంచాయితీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కాటారం, ఏప్రిల్ 8: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ సోమవారం తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో చికిత్స తీసుకుంటున్న రోగు లను కలిసి వారి యోగక్షేమాలు, వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మండుతున్న ఎండల నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురై డీహైడ్రేషన్ బారినపడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు రైతులు, కూలీలకు అందేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్‌ను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు వైద్యసేవలందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పీహెచ్‌సీలో మౌళిక సదుపాయాల ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మౌనిక, వైద్య సిబ్బంది ు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



వేడుకల్లో మాట్లాడుతున్న టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు రాజు

ములుగు కలెక్టరేట్, ఏప్రిల్ 8: ములుగులో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో ఉద్యోగులు సోమవారం ముందస్తు ఉగాది వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ యూనియన్ ఉద్యోగులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వేడుకలు నిర్వహించినట్టు తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్యా లాల్‌నాయక్, ఉపాధ్యక్షులు కుమారస్వామి, గడ్డం రమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీవాణి, ములుగు యూనిట్ కార్యదర్శి ప్రదీప్, జాయింట్ సెక్రటరీ సరిత, సౌమ్యరెడ్డి, జయ, శ్రీలక్ష్మి శ్రావ్య, సింధు, స్రవంతి, అనూష, సునీత తదితరులు పాల్గొన్నారు.